

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 31 డిసెంబర్ 2025 | పేజీలు : 10




3లో

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి




2లో

# పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు



2లో

### వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ

## వేగవంతం చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

జిల్లాలోని మున్సిపల్ మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్ తో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారు లతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30 :** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవక లకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాల కు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించా లన్నారు.వార్డుల వారీగా తుది ఓటరు జాబితాలతో పాటు పోలింగ్ కేంద్రాలను కూడా ఖరారు చేసి జనవరి 10న ప్రకటించాలని ,అ ఆదేశాల్లో స్పష్టం చేసింద న్నారు. ఈ నెల 30న మున్సిపాలిటీల వారీగా వివరాలు సరిచూసుకో వాలని, 31వ తేదీన వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జనవరి 1న పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాల ముసాయిదా ప్రకటించాలని స్పష్టం చేశారు. 5వ తేదీన మున్సిపల్ కమిషనర్లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, 6వ తేదీన జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని వివరించారు. 10వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా ఫైనల్ ఓటర్ల జాబితాలు ప్రకటించా లని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నియోజకవర్గ మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెర్పోల్ గ్రామం నుంచి తరలిస్తున్న మట్టి రవాణాను నిలిపివేయాలి

## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గత మూడు రోజులుగా తెర్పోల్ గ్రామంలో గట్టు గట్టుమీద చేస్తున్న మైనింగ్ కార్యక్రమాలను ఆపాలని గ్రామ పర్యావరణాన్ని కాపాడాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా ను మంగళవారం కలిసిన గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్,ఉప సర్పంచ్ మల్లేష్ మరియు వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు మట్టి మైనింగ్ కాంట్రాక్టర్ భారీ ఎత్తున చెట్లను ధ్వంసం చేసి మట్టిని తల్లితీస్తున్నారు కావున తక్షణమే వాటిని ఆపి గ్రామాన్ని రక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు

**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 30:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ స్మైల్ 12 కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రమాదక రమైన ప్రాంతాల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన




చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రు లకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించా లని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించబ డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పరిశ్రమలు, హోటళ్ళు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్, ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లా డీడబ్ల్యూఓ హైమావతి, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్‌మెంట్ డీసీపీవో సత్యేంద్ర ప్రసాద్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు





## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరిక

కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 30 : బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.

రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు.

అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల కారణంగా ఈ యాసంగి సీజన్ కి సాగు నీరు విడుదల చేయమని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపినందున మంజీర పరివాహక గ్రామాలు లిఫ్ట్ ఇరిగేషన్ తో సాగు చేసే రైతులు ఘనపురం ఆయకట్టు రైతులు ఇట్టి విషయాన్ని గమనించి ఈ యాసంగి సీజన్ పంటలు వేయరాదు అని సూచించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడిఏ పుణ్యవతి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, మాజీ చైర్మన్ మనోహర్, ఆగ్రోస్ డీలర్ దశరథ, ఎ ఈ ఓ స్రవంతి అధికారులు పాల్గొన్నారు.



# చేప పిల్లలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

## బూరుగుపల్లి సర్పంచ్ చిన్న సాయిలు

**హవేల ఘనపూర్ (ప్రజాజోతి )** డిసెంబర్:30 చేప పిల్లలు ఎదిగిన అనంతరం విక్రయించి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వారి అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని బూరుగుపల్లి సర్పంచ్ చిన్న సాయిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలోని పెద్ద చెరువు చెరువులో ప్రభుత్వం ద్వారా 51,440, శ్రీపతి చెరువులో 64,500 చేప పిల్లలను మత్స్యశాఖ ఫిషర్ మేన్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. బొచ్చే, రవుటా మురుగల వంటి రకాల చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుపల్లి గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, బెస్త సంఘం సభ్యులు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఫోరం కార్యదర్శిగా చీర్ల అనుష భాస్కర్ యాదవ్

## తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఫోరం



## ఉపాధ్యక్షుడు శివగోని పెంటా గౌడ్

**మనోహరాబాద్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)** మనోహరాబాద్ మండలం మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శిగా చీర్ల అనూష భాస్కర్ యాదవ్ మరియు లింగారెడ్డిపేట్ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు నియామాకమయ్యారు. ఈ సందర్భంగా ఈ బాధ్యత రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మరియు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు చీర్ల అనుష భాస్కర్ యాదవ్ మరియు శివగోని పెంట గౌడ్ కి అభినందనలు తెలిపారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



## అన్నింటిల్లో ప్రావీణ్యం సంపాదించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 30 :** తెలంగాణ గణిత ఫోరం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 21 మండలాలలో మండల స్థాయిలో తెలుగు , ఇంగ్లీష్ , ఉర్దూ మీడియంలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్ నందు మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై మాట్లాడుతూ చిన్నప్పుడు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ నందు అప్పటి హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా గణిత టాలెంట్ టెస్ట్ నందు బహుమతి అందుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ విద్యార్థులు కూడా గణితంతో పాటు అన్ని విషయాల్లో ప్రావీణ్యం సంపాదించాలని, ప్రతిభా వంతులైన విద్యార్థులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు కాన్సెప్ట్ నేర్చుకోవటంలో సహకరించాలని, విద్యార్థులు అందరూ 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా ఏసీజీఈ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి , సమగ్ర శిక్ష అధికారులు నవీన్, రాజు, మెదక్ మండల విద్యాధికారి శంకర్ , హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి మధు మోహన్ ,టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షులు బాలరాజు, నరసింహా రెడ్డి పాల్గొన్నారు. విజేతలు: ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి విగ్నేష్ జడ్పీ హెచ్ ఎస్ కోనాపూర్ రెండవ బహుమతి ఉదయ్ కుమార్ జడ్పీ హెచ్ ఎస్ మాచవరం మూడవ బహుమతి తేజస్విని జడ్పీ హెచ్ ఎస్ హవేలీ ఘనపూర్,తెలుగు మీడియంలో మొదటి బహుమతి సక్కుబాయి కేజీబీవీ శివంపేట,రెండవ బహుమతి శ్రీ చందన కేజీబీవీ టెక్మాల్, సింధూజ జడ్పీ హెచ్ ఎస్ బూరుగుపల్లి, ఉర్దూ మీడియంలోజియా బేగం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మెదక్, గురుకుల/మోడల్ స్కూల్ నుండి మొదటి బహుమతి జువేరియా ఫాతిమా టీజీఆర్ ఎస్ మెదక్,రెండవ బహుమతి ఆదిత్య టీజీ ఎంఎస్ చేగుంట, మూడవ బహుమతి రుచిత టీజీ ఆర్ ఎస్ మెదక్, విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.

# దొంగను పట్టుకున్న పోలీసులు

## నిందితుడు రిమాండ్

## నగదు స్వాధీనం

## ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30 :** దుంపలకుంటలో గత రెండు రోజుల క్రితం ఓ దొంగ నాలుగు షాపుల తాళాలు పగులకొట్టి చోరికి పాల్పడి నగదు ఎట్టుకెళ్లి బిభత్సం సృష్టించిన దొంగను పోలీసులు చాక చక్యంగా పట్టుకుని కేసును చేదించారు. ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ తెలిపిన ప్రకారం ఈ కేసులో నిందితుడిగా సంపంగి శివకుమార్ అలియాస్ వడ్డే కుమార్, తండ్రి మల్లయ్య, వయసు 34 సంవత్సరాలు, వృత్తి కూలి, నివాసం దుంపలకుంట గ్రామం, కొల్చారం మండలం, మెదక్ జిల్లాగా గుర్తించారు. ఇతడు చిన్నప్పటినుండి మద్యం మరియు చెడు వ్యసనాలకు బానిసై, గతంలో పలు



పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదై, సుమారు ఐదు నెలల క్రితం జైలు నుండి విడుదలైన అలవాటైన నేరస్తుడిగా గుర్తించారు. తేదీ 28 న నాడు రాత్రి సుమారు 12:00 గంటలకు, మద్యం సేవించిన అనంతరం, తన ఇంటి నుండి ఒక గడ్డపార తీసుకొని దుంపల కుంట ఎక్స్ రోడ్ వద్ద నాలుగు షాపుల తాళాలు పగులగొట్టి నగదును దొంగలించాడు. ఈ ఘటనలపై క్రైం నం. 213/2025 %డ 214/2025, ఖ/ఎవఏ% 331(4), 305 బి ఎన్ ఎస్ కింద కేసులు నమోదు చేయబడ్డాయని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సుమారు 5 గంటలకు, కుల్చారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో అతని వద్ద నుండి రూ. 18,500/- నగదు మరియు దొంగతనా నికి ఉపయోగించిన సుమారు మూడున్నర అడుగుల పొడవు గల గడ్డపారను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసామన్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ తెలిపారు.





## వెల్దుర్తిలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు
## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో భక్తుల సందడి

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 30** వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో శాంతియుతంగా వేచి ఉన్నారు. స్వామివారి దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిందితుడికి 7ఏళ్లు జైలు శిక్ష
## 5000 రూపాయల జరిమాన

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పోలీస్ స్టేషన్'లో నమోదైన ఒక తీవ్ర నేరానికి సంబంధించిన నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష, 5000 రూపాయల జరిమానాను న్యాయస్థానం విధించినట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని చిన్న చింతకుంట గ్రామానికి చెందిన వడ్ల నాగరాజు పై క్రైమ్ నెంబర్ 131/2025 సెక్షన్ 109 కింద కేసు నమోదయింది. ఈ మేరకు నిందితుడి కోర్టులో హాజరు పరచగా మెదక్ జిల్లా ప్రథమ అదనపు మరియు సెషన్స్ జడ్జ్ శ్రీమతి శుభావల్లి సాక్షాదారాలు పరిశీలించి నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించిన పేర్కొన్నారు. ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేస్తే చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

### వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.
### మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
### బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. ఎస్సై సోమేశ్వరీ

**కొండాపూర్ ప్రజా జ్యోతి** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండి పిల్లలు%-%పెద్దలు అందరూ తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాలు జరుపుకోవాలని కొండాపూర్ యస్ ఐ సోమేశ్వరీ మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించడం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి మరియు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పోలీస్ యంత్రాంగం తరపున పటిష్టమైన బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదకరంగా, ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో వేడుకలు జరపవద్దని స్పష్టం చేశారు.




కొండాపూర్ మండలానికి సంబంధించిన బైపాస్ రహదారి వెంబడి డిసెంబర్ 31 రాత్రి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ఈ మార్గంలో రాష్ డ్రైవింగ్, రాష్ రైడింగ్, బైక్ రేసింగ్, స్టంట్స్ వంటి ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడరాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండాపూర్ యస్ ఐ హెచ్చరించారు.డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ కార్యక్రమాలు నిర్వహించడానికి పోలీసు అనుమతి లేదని వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఇండ్లలోనే జరుపుకోవాలని పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. టపాసులు పేల్చడం, డీజేలు ఉపయోగించడం నిషేధం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, అతివేగం వద్దన్నారు. రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు నిర్వహించరాదు. ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడవద్దు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుని న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలి, మైనర్లకు మద్యం విక్రయించకూడదని బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమమైనా నిర్వహించాలంటే తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలని న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చిన న్యూ ఇయర్ మెసేజ్లను ఓపెన్, ఫార్వర్డ్ చేయరాదు. అత్యవసర పరిస్థితుల్లో కొండాపూర్ పి ఎస్ కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని కొండాపూర్ యస్ ఐ సోమేశ్వరీ మండల ప్రజలను కోరారు

# బిక్య తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ చీరాల పంపిణీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 30** బిక్య తండా గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ యాదగిరి,బిఆర్ఎస్ సర్పంచ్ నేనావత్ విజయ్ నాయక్, ఉపసర్పంచ్ దేవరాజ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వార్డ్ సభ్యులు మూడ్ శ్రీనివాస్,మునావత్ రమేష్, బిఆర్ఎస్ వార్డ్ సభ్యులు ధనావత్ వనిత,నేనావత్ శారద, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్ నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు నేనావత్ పద్మ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీనివాస్, గుగులోత్ విఠల్, బిఆర్ఎస్ కార్యకర్తలు మునావత్ రవి, పింకు, కోలా ప్రసాద్ మహిళా సంఘాల సభ్యులు కార్యక్రమంలో పాల్గొని చీరాల పంపిణీపై సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగ కరంగా ఉందని పలువురు ప్రశంసించారు.



# ప్రజల భద్రతే లక్ష్యం

**తుప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 30** మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ విధానాలు, కేసుల నమోదు ప్రక్రియ, దర్యాప్తు పురోగతి తదితర అంశాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను సవివరంగా పరిశీలించారు.నేరాల నియంత్రణలో మరింత చురుకైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పునరావృత నేరాలపై కఠినంగా వ్యవహరించాలని తూప్రాన్ డీఎస్పీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు డివిజన్ మరియు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాయం డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగాకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీకి గోమారంలో మంచి స్పందన




**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 30:** గోమారం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోమారం గ్రామ సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెద్దపల్లోరి లావణ్య మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీ దొంతిరెడ్డి నర్సింహారెడ్డి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే వార్డు సభ్యులు కామిని విజయలక్ష్మి%-%శ్రీనివాస్,దొంతిరెడ్డి భవాని, శ్రీధర్ రెడ్డి,దొంతిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, నాచారం నవనీత నాగరాజు,చిన్నప్పాపి స్వరూప,నందనం సురేందర్,నిరూడి చందు,కుంట నర్సింగ్,గడ్డం రాజు,సర్జన రమేష్,రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.మహిళలకు ఆత్మగౌరవం కలిగించే విధంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అమలు చేయడం అభినందనీయమని తెలిపారు.

# గణితంలో శివ్వంపేటకు గర్వకారణం

## జిల్లా స్థాయిలో సక్కుబాయి ప్రథమ స్థానం

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 30:** జిల్లాస్థాయి మాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన శివ్వంపేట కేజీబీవీ విద్యార్థిని ఆర్. సక్కుబాయి ఘన విజయం సాధించింది.శివ్వంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఆర్. సక్కుబాయి, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది.మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్,జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయలక్ష్మి చేతుల మీదుగా సక్కుబాయి బహుమతిని స్వీకరించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థిని సక్కుబాయిని,గణిత ఉపాధ్యాయురాలు రాధికను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, మండల విద్యాశాఖ అధికారి శ్రీ బుచ్చా నాయక్,శివ్వంపేట మండల టీఎంఎఫ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మెదక్ జిల్లా గణిత ఫోరం ఉపాధ్యక్షులు నరసింహా రెడ్డి,కోశాధికారి జన్ పాషా తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.




# సర్పంచ్ జైపాల్ నాయక్ ఆద్వర్యంలో బొమ్మారెడ్డిగూడెంలో యువకుల శ్రమదానం

**అందోలు, డిసెంబర్30, (ప్రజాజ్యోతి)** సర్పంచ్ జైపాల్ నాయక్ ఆద్వర్యంలో బొమ్మ రెడ్డి గూడెంలో యువకులు మంగళవారం స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని పుల్కల్ మండలం బొమ్మ రెడ్డి గూడెంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జైపాల్ నాయక్ గెలిచిన వెంటనే గ్రామంలో నిర్వహించాల్సిన పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు వెళు తున్నారు. గతవారం గ్రామంలో గుంతలు పడిన రోడ్డును మొరం పోసి బాగు చేసారు. గ్రామ పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమిస్తూ ఏళ్ల తరబడిగా పూడిక తీయని మురుగునీటి కాలువలను శుభ్రం చేశారు. స్వచ్ఛగ్రామంలో భాగంగా సర్పంచ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో యువకులంతా కలిసి మంగళవారం గ్రామంలోని రోడ్డును, వీధులను శుభ్రపరిచారు. యువకులు చీపుర్లు చేతబట్టి రోడ్లు ఊడుస్తూ పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం గ్రామస్తులం దరి బాధ్యత అని తెలియ జెప్పేందుకే ఈరోజు గ్రామంలో శ్రమదానం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మన ఇంటి ఆవరణలో రోడ్ల వెంట పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం ఉండకుండా చూసుకోవాలి. మన ఇంటి పరిసరాలు వీధులు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా స్వచ్ఛ గ్రామం కార్యక్రమంలో పాల్గొన్న యువకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజని గోపాల్, వార్డు మెంబెర్ గోపాల్ యువజన సంఘాల నాయకులు గౌతమ్, శివాజీ, నరేందర్, రాకేష్, విగ్నేష్, ఆనంద్, రమేష్ బొమ్మ రాజు శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, అఖిల్, రాహుల్, అకేష్ సతీష్ అబిలాష్ ప్రకాష్ మోహన్ లు పాల్గొన్నారు.



# కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 30** కడుపునొప్పి భరించలేక వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో మంగళవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై మురళి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన చిత్తారి యాదగిరి 70 సంవత్సరాలు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు అదే క్రమంలో సోమవారం రోజున ఉదయం 8 గంటల ప్రాంతంలో చాయ్ త్రాగడానికి అని వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదు కుటుంబ సభ్యులు వెతుకుతున్న క్రమంలో మంగళవారం రోజున ఇంటికి కొద్ది దూరంలో ఉన్న ఉడుగు చెట్టుకు చిత్తారి యాదగిరి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుని కుమారుడు సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై మురళి తెలిపారు